सत्यमेव जयते

संघ लोक सेवा आयोग
मुख्य परीक्षा पेपर

# डाउनलोड
# संघ लोक सेवा आयोग
# मुख्य परीक्षा
# प्रश्न पत्र – 2017

## अनिवार्य विषय

**तेलुगू (Telugu)**

Downloaded From: http://www.dhyeyaias.in

# CS (MAIN) Exam : 2017

**STH–C–TLG**

## తెలుగు

( తప్పనిసరి )

| సమయ పరిమితి : మూడు గంటలు | అత్యధిక మార్కులు : 300 |
|---|---|

ప్రశ్నపత్ర విశేష సూచనలు

ముందుగా ఈ క్రింది సూచనలన్నింటిని జాగ్రత్తగా చదివి, సమాధానాలను రాయండి.

తప్పక అన్ని ప్రశ్నలకు సమాధానాలను రాయాలి.

ఒక్కొక్క ప్రశ్నకు/విభాగానికి మార్కులు ఆ ప్రక్కనే నిర్దేశించబడి ఉంటాయి.

శీర్షికలో ప్రత్యేకంగా సూచించబడిన స్థలాలలో తప్ప – అన్ని ప్రశ్నలకు సమాధానాలు తెలుగులోనే (తెలుగు లిపిలోనే) రాయాలి.

ప్రశ్నల వద్ద నిర్దేశించిన పదాల సంఖ్యను పాటించక ఎక్కువ రాసినా, తక్కువ రాసినా, ఉక్త పరిమితికంటే హెచ్చుతగ్గులున్నా మార్కులను తగ్గించటం జరుగవచ్చును.

ఈ లఘుపుస్తకంలో ఏదైనా ప్రశ్నకు, విభాగానికి సమాధానం రాయనప్పుడు ఖాళీ స్థలాన్ని విడిచిపెట్టక, ఆ చోట స్పష్టంగా కొట్టివేయాలి.

## TELUGU

**( Compulsory )**

| Time Allowed : Three Hours | Maximum Marks : 300 |
|---|---|

**QUESTION PAPER SPECIFIC INSTRUCTIONS**

**Please read each of the following instructions carefully before attempting questions**

All the questions are to be attempted.

The number of marks carried by a question/part is indicated against it.

Answer must be written in TELUGU (Telugu script) unless otherwise directed in the question.

Word limit in questions, wherever specified, should be adhered to and if answered in much longer or shorter than the prescribed length, marks may be deducted.

Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.

Downloaded From: http://www.dhyeyaias.in

**1.** ఈ క్రింది అంశాలలో ఒకదానిని గురించి 600 పదాలలో వ్యాసాన్ని వ్రాయండి : 100

(a) సాంకేతిక విజ్ఞానపు అధిక వినియోగం వల్ల ప్రమాదాలు.

(b) ప్రజాస్వామ్యమే మతాతీత లౌకికవాదం యొక్క బలం.

(c) భారతీయ ఆర్థిక వ్యవస్థకు నోట్లరద్దు వల్ల కలిగే దీర్ఘకాలిక ప్రయోజనాలు.

(d) ఆయుర్వేద చికిత్సా విధానం పట్ల పాశ్చాత్య దేశాల ఆకర్షణ.

**2.** ఈ క్రింది గద్యభాగాన్ని శ్రద్ధగా చదివి, చివర ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాలను వ్రాయండి : 12×5=60

బుద్ధికి నిండైన భోజనం పుస్తకాలు. మానవుల ఆలోచనా పరంపర, వారు చేసిన మహత్కార్యాలు, కనుగొన్న సమస్తం పుస్తకాలలో పరిరక్షింపబడుతున్నదని ఒక మేధావి అన్నారు. మానవ నాగరికతా సంస్కృతుల అభ్యుదయ వికాసాలకు సంబంధించిన ఖ్యాతి పుస్తకాలకే దక్కుతుంది. పుస్తకాల యొక్క ప్రాముఖ్యం, విలువ నిరుపమానమైనది. పుస్తకాలు ఆత్మజ్ఞానాన్ని పెంపొందిస్తాయి. ఉత్తమ గ్రంథాలు మనుష్యులను దానవత్వం నుంచి దైవత్వానికి నడిపించి, శీలౌన్నత్యాన్ని జాగృతం చేసి జాతికి, సమాజానికి మార్గదర్శనం కావిస్తాయి. మనస్సును ఉత్తేజపరచి, చిరంతనమైన సత్ప్రభావాన్ని నెరపుతాయి.

మానవుల మనోరంజనకు సైతం పుస్తకాలు తోడ్పడుతాయి. మనోరంజనమంటే ఇక్కడ కేవలం సుఖభోగానుభవం అనిగాక మరింత గంభీరమైన అర్థం ఉన్నది. ఏ పుస్తకాలు పాఠకుల మనస్సును తాకి మేధాశక్తిని చైతన్యవంతం చేయగలవో, అవే మనోరంజక గ్రంథాలని నిజమైన భావం. పాఠకుని మనస్సులో కలకాలం నిలిచిపోగల ఉత్తమ గ్రంథాలే ఆనందప్రదాయకాలు. అంతమాత్రాన కాలక్షేపపు రచనలు అప్రధానమైనవని కాదు. మనస్సు సమస్యలతో వ్యాకులితమై ఉన్నప్పుడు అటువంటి సాహిత్యం పాఠకునికి చాలావరకు నిరుత్సాహాన్ని తొలగించి, నూతనోత్తేజాన్ని వెల్లివిరియింపజేస్తుంది.

ఉత్తమ గ్రంథాలు విజ్ఞానాన్ని పెంపొందించి మానవులకు ఉల్లాసాన్ని కలిగిస్తాయి. విజ్ఞానశాస్త్రం, వాణిజ్యం, కళలు, న్యాయశాస్త్రం ఎరుకను సమగ్రం చేస్తాయి. వాటి అధ్యయనం వల్ల పాఠకులు తమలో నిక్షిప్తమై ఉన్న శక్తిసంపదను గ్రహించగలుగుతారు. నిజం చెప్పాలంటే పుస్తకాలే మనకు వాస్తవమైన బోధకశక్తులు. నూతనాంశాల అవగాహనను కలిగించి గర్భితార్థాలను వెల్లడించడమే గాక ఆయా విషయాలను గూర్చి నియతంగా ఆలోచనను రేకెత్తించి పదే పదే మననం చేయిస్తాయి. కర్తవ్యాకర్తవ్యాల విచికిత్స కలిగినప్పుడు పరిష్కారాన్ని చూపి శక్తిమంతులను కావిస్తాయి. మహాత్మా గాంధీ క్లిష్ట సన్నివేశం ఎదురైనప్పుడెల్లా మార్గదీపనం కావించటం వల్ల భగవద్గీత తనకు తల్లి వంటిదని అనేవారు. పుస్తకాలు నిత్యానిత్యవివేకాన్ని సందేశరూపంలో మనకు బోధిస్తాయే గాని మనపై కోపగించుకోవటమూ, అవి మననుంచి ప్రతిఫలాన్ని ఆశించటమూ ఉండదు.

పుస్తకాలు మనశ్శాంతిని ప్రసాదించి ఎంతో సంతోషాన్ని కలుగజేస్తాయి. పుస్తకాభిమాని నిజంగా ఒక భవ్యమైన వరప్రసాదాన్ని పొందినవాడే. మనస్సంతా శూన్యప్రాయమై అతడు కర్తవ్యవిముఖుడు కావటమన్నది ఉండదు. పుస్తకాలంటే అంత విశ్వాసపాత్రమైనవి అన్నమాట.

సమాజంలో విరుద్ధాభిప్రాయాల మధ్య సంఘర్షణ ఏర్పడినప్పుడు పుస్తకాలే ఆయుధాలవుతాయి. పుస్తకాలలో పదిలం చేయబడిన భావాలలో సమాజాన్ని మార్చివేయగల మహాశక్తి ఉంటుంది. ఈనాటి ప్రపంచమంతా వివిధ మనోభావాల విలసనమే కదా! ప్రపంచంలోని మార్పులు, విప్లవాలన్నీ సమాజంలోని ఏదో ఒక తాత్వికత నుంచి ఆవిర్భవించినవే. ఉత్తమ గ్రంథాలు వైయక్తిక చైతన్యాన్ని ఉజ్జీవింపజేసి సమాజాన్ని జాగృతం చేయటంలో ప్రధాన భూమికను వహిస్తాయి. గ్రంథాధ్యయనం మూలాన మానవుల మనోదృక్పథం సువిశాలమై ఉన్నతాశయాలు చోటుచేసుకుంటాయి.

Downloaded From: http://www.dhyeyaias.in

పుస్తకాలు ఒక తరం నుంచి మరొక తరానికి సర్వాంగీణమైన అనుభవపరంపరను నిరంతరం అందించే శాశ్వత విజ్ఞాననిధులు. పుస్తకాలలో భద్రపరిచిన విజ్ఞాన సంపదను ఎవరూ ధ్వంసం చేయలేరు. ఒక్క మాటలో చెప్పాలంటే పుస్తకాలు చెప్పలేనంత అపారమైన విలువ కలిగినవి.

ప్రశ్నలు:

(a) పుస్తకాలకు అపారమైన విలువ ఎందువల్ల కలుగుతోంది?

(b) 'మనోరంజనం' అన్నది లోతైన అర్థం కలిగినదనటంలో రచయిత ఉద్దేశం ఏమిటి?

(c) పుస్తకాలు మనకు ఎందువల్ల మార్గదీపకాలు?

(d) గాంధీగారు భగవద్గీతను మాతృసమానమని ఎందుకన్నారు?

(e) సమాజంలో నూత్న చైతన్యాన్ని పుస్తకాలు ఏ విధంగా కలుగజేస్తాయి?

**3.** ఈ క్రింది ఖండికను చదివి, మీ సొంత మాటలలో మూడవ వంతుకు సంక్షేపించి వ్రాయండి. దానికి శీర్షికను ఇవ్వనవసరం లేదు : 60

ప్రపంచంలో విజయసాధనకు అత్యంత ముఖ్యమైన సాధనం కష్టించి పనిచేయటం. ప్రగాఢమైన కృషితో మనము ఆశించిన ప్రతిదానినీ సాధించగలుగుతాము. ఈ ప్రపంచమంతా ఒక కర్మక్షేత్రం కాబట్టి కర్తవ్యపాలన యొక్కటే మనకు విధివిహితం. కష్టించి పనిచేస్తేనే మనము విజయాన్ని పొందగలుగుతాము.

ప్రతినిత్యం కష్టపడి పనిచేయటం వల్ల జీవితం ముందుకు సాగుతుంది. శ్రమించటం మాని కర్తవ్యకర్మను ఉపేక్షిస్తే జీవితగమనం ఆగిపోతుంది. కర్తవ్యమూఢులైనవారు నిరాసక్తంగా ఉండి తమ అలసత్వం నుంచి బయటపడలేకపోతుంటే, కష్టపడి పనిచేసేవారు ఎటువంటి అవరోధాలనైనా అధిగమించి బహుముఖీనమైన విజయాన్ని సాధించగలుగుతారు.

కష్టపడి పనిచేసేవాడు విధివిలాసాన్ని నమ్ముకోక, ఎంతటి శ్రమకైనా వెనుదీయక ముందుకు సాగుతాడు. తన శ్రమకు తగ్గ ఫలితం దక్కలేదని క్రుంగిపోడు. ఎప్పుడైనా అపజయం కలిగితే అందుకు కారణాలేమిటో తెలుసుకోవాలని ప్రయత్నిస్తాడు. అంటే, విజయ సాధనకు గాను తనలోని లోపాలను తెలుసుకోవటానికి ప్రయత్నిస్తాడన్నమాట.

ఈ ప్రపంచంలో మనం అడుగడుగునా పోరాటం చేస్తూ మన మార్గాన్ని మనమే నిర్మించుకోవలసి ఉంటుంది. ఎంత శక్తిసంపన్నులమైనా, ఎన్ని వసతి సదుపాయాలున్నా మనము కష్టపడి పని చేయలేకపోతే విజయోన్ముఖంగా నడక సాగదు. మహనీయులందరి విజయాలకూ మొదటి మెట్టు కష్టపడి పనిచేయటమే.

మన సమాజంలో చాలా మంది అన్నిటికీ అదృష్టమే ప్రధానమని, అంతా మన పూర్వజన్మ వల్లనే జరుగుతున్నదని నమ్ముతారు. అటువంటి వారు సమాజాభ్యుదయానికి తోడ్పడలేరు. అంతా అదృష్టఫలమే అనుకొనేవారు ఏ మహత్కార్యాన్నీ నిర్వహించలేరు. కఠోరమైన శ్రమఫలితంగానే గొప్ప గొప్ప విజ్ఞానావిష్కరణలు, సరిక్రొత్త కనుగొనటాలు, నూత్న సృజనలు సాధ్యమైనాయి. మనకున్న సాధన సామగ్రి, ప్రతిభాశక్తులు గమ్యాన్ని చేరుకోవటానికి ఉద్దీపకాలు కావచ్చును గాని, కేవలం కఠోర శ్రమ వల్ల మాత్రమే మనము విజయాన్ని చూరగొంటాము.

కష్టపడి పనిచేయటం వల్ల మాత్రమే మనము కీర్తిని, ఐశ్వర్యాన్ని పొందగలుగుతాము. కర్తవ్యదీక్షతో కృషి చేయటం మూలాన మనస్సంతా ఆనందంతో నిండిపోతుంది. అంతరాత్మలోని మాలిన్యాలన్నీ తొలగిపోయి ప్రగాఢమైన సంతోషాన్ని పొందగలుగుతాము. కష్టపడి పనిచేసే వారికి ఎటువంటి ఆచారవ్యవహారాల అడ్డంకులతోనూ నిమిత్తం ఉండదు. కర్తవ్యోన్ముఖంగా ప్రయాణించటమే వారి

Downloaded From: http://www.dhyeyaias.in

జీవితాశయం. రోజంతా ఒళ్ళువంచి పనిచేసిన తర్వాత ఇంటికి తిరిగి వచ్చిన రైతు గొంతెత్తి హాయిగా ఏ జానపదగీతాన్నో పాడుతున్నప్పుడు ఆయన కంఠం దివ్యమైన సంగీతఝరిని సృష్టిస్తుంది.

కష్టపడి పనిచేయటం వల్ల మనస్సంతుష్టి చేకూరి శరీరం ఆరోగ్యవంతంగా ఉంటుంది. శారీరకమైన ఏ శ్రమా లేకపోవటం వల్ల నేటివారిని రుగ్మతలు చుట్టుముడుతున్నాయి. శరీరశ్రమ ప్రతివారికీ అత్యంతావశ్యకం. శరీర కష్టాన్ని అలవరచుకొన్నవారు దీర్ఘకాలం జీవిస్తారని వేరే చెప్పనక్కరలేదు. ఆరోగ్యవంతమైన శరీరంలో ఆరోగ్యవంతమైన ఆలోచన లుంటాయని అంటారు. శరీర స్వాస్థ్యం ఉన్నవాడు ఎటువంటి విషమ పరిస్థితినైనా తేలికగా తీసుకోగలుగుతాడు. క్లిష్ట సమయాలలో ఆందోళన చెందక ధైర్యంగా వాటిని ఎదుర్కొంటాడు. అన్ని సమస్యలకూ పరిష్కారాన్ని కనుగొంటాడు.

శారీరక శ్రమతోపాటు బౌద్ధికమైన పరిశ్రమ యొక్క అర్థాన్ని గుర్తించిన మన మహర్షులు ధ్యానరతులై ప్రజాశ్రేయస్సు కోసం కృషిచేశారు.

కష్టపడి పనిచేయటమంటే మరొక విశిష్టమైన అర్థం కూడా ఉన్నది. ఒకప్పుడది ఎంతో ఫలదాయకమూ, వేరొకప్పుడు నిష్ఫలమూ కూడా కావచ్చునన్నమాట. రైతు పొలంలో కష్టపడి వ్యవసాయం చేస్తాడు. ఇవి ఫలదాయకమైన కృషి. కేవలం ఆటలాడుకోవటానికీ, వ్యాయామానికీ చేసే కృషి వల్ల ఎటువంటి సత్ఫలితమూ ఉండదనిపించటం సహజమే. అయితే ఇటువంటి కృషికీ జీవితంలో కొంత ప్రాధాన్యం ఉంటుంది. గాంధీగారు మనము పని అంటూ చేయవలసివస్తే అది నలుగురికీ ప్రయోజనకరమైన పనినే ఎందుకు చేయకూడదు? అని అన్నారు.

ఏ దేశంలోని ప్రజలు కష్టపడి పనిచేయగలరో, ఆ దేశాలే ప్రగతిపథంలో ఉంటాయి. ప్రపంచయుద్ధం దుష్పరిణామాలను చవిచూసిన తర్వాత జర్మనీ, జపాన్ కఠోరమైన శ్రమచేసి తమ దేశాలను పునర్నిర్మించుకొన్నాయి.

తాత్పర్యమేమిటంటే, కష్టపడి పనిచేయటంలోనే జీవితానందం ఉన్నదని, అదే వ్యక్తి సృజనాత్మకతకు పునాది అని.

(361 పదాలు)

**4.** ఈ క్రింది తెలుగు వచనాన్ని ఆంగ్లంలోనికి అనువదించండి : 20

సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమరయోధులు రాజర్షి పురుషోత్తమ్ దాస్ టండన్ 1919లో అలహాబాదు పురపాలక సంఘం ఛైర్మన్ పదవిని చేపట్టాడు. ఆయనకది చాలా క్లిష్టమైన సన్నివేశం. ఆ రోజుల్లో ఆంగ్లేయులకు ఎంత ప్రాబల్యమూ, ప్రభావశీలత ఉండేవంటే ఛైర్మన్‌గా ఉన్నప్పటికీ ఒక సామాన్య భారతీయునికి తన బాధ్యతలను నిర్వర్తించటం ఎంతో కష్టంగా ఉండేది. కార్యాలయ బాధ్యతను చేపట్టిన తర్వాత, మిలిటరీ కంటోన్మెంటు వారు నీటిని వాడుకొంటున్నప్పటికీ పన్నుమాత్రం చెల్లించటం లేదని ఆయన గుర్తించారు. ఆంగ్లేయులు ఒక నెలరోజుల్లోగా పన్ను చెల్లించకపోతే నీటి సరఫరాను నిలిపివేయవలసి వస్తుందని ఆయన మిలిటరీ కంటోన్మెంటు కార్యాలయానికి నోటీసు పంపించారు.

ఆ నోటీసు కంటోన్మెంటులోనూ, ఊరు ఊరంతటాను, పురపాలక సంఘంలోనూ పెనుసంచలనాన్ని సృష్టించింది. స్థానిక వార్తాపత్రికలు టండన్ గారి ఆ ఆజ్ఞను ప్రముఖంగా ప్రచురించాయి. నోటీసు ప్రకారం నీటి సరఫరా నిలిపివేయాల్సిన చిట్టచివరి రోజున మిలిటరీ అధికారులు పురపాలక సంఘం పాలక వర్గం వారి కార్యాలయాన్ని చేరుకొన్నారు. మా కంటోన్మెంటుకు నీటి సరఫరా నిలిపివేయటం మీ వల్ల కాదని సీనియర్ అధికారి ఒకరు టండన్ గారితో అన్నారు. ఆ రోజుకల్లా పన్ను చెల్లించకపోతే నీటి సరఫరాను ఆపివేస్తామని తొణుకూ బెణుకూ లేని కంఠంతో టండన్ గారన్నారు.

Downloaded From: http://www.dhyeyaias.in

ఆఫీసరు కోపం ఆపుకోలేక గొంతెత్తి కేకలు పెట్టినా టండన్‌గారు స్తిమితంగా ఉండిపోయారు. చేసేదేమీ లేక మిలిటరీ అధికారులందరూ వెళ్ళిపోయారు. కార్యాలయమంతటా ఎంతో ఉత్తేజనకరమైన వాతావరణం వెల్లివిరిసింది. టండన్ గారి స్థిరచిత్తాన్ని, శాంత స్వభావాన్ని చూసి అందరూ ఆశ్చర్యపోయారు.

ఆ మరునాటి రోజున కంటోన్మెంటుకు చెందిన ఆంగ్లేయ మిలిటరీ అధికారులు పన్ను చెల్లించివేశారు.

**5.** ఈ క్రింది ఖండికను ఇంగ్లీషు నుంచి తెలుగులోకి అనువదించండి : 20

In ancient times in most civilized countries, for example in Egypt, Iraq, India, China and in the Roman Empire, many great irrigation works were constructed. In very hot countries, water is even carried in underground channels to prevent it from being evaporated by the sun's heat. In modern time, great dams have been built across rivers and these are used for more than one purpose, hence they are called multipurpose undertakings. Firstly, such dams help to prevent floods, by controlling the amount of water which rushes down a river in the rainy season. This also prevents an enormous amount of damage and loss to farmers. Secondly, by storing up great quantities of water in the artificial lakes behind the dams, irrigation can be provided for many acres of land in the dry season, so that crops can be grown where none would have grown before. Thirdly, the people in the towns and cities in the neighbourhood can be certain by getting a sufficient supply of water for drinking and other purposes, even in the driest weather. Fourthly, the water stored up behind the dams is made to generate electric power by letting it run through turbines.

**6.** (a) ఈ క్రింది వాటిని మీ సొంత వాక్యాలలో ప్రయోగించండి : 2×5=10

(i) ఇనుపగుగ్గిళ్ళు

(ii) అడుగుజాడలు

(iii) కడుపు మంట

(iv) పక్కలో బల్లెం

(v) రంపపు కోత

(b) ఈ క్రింది వాటికి సమానార్థక పదాలను వ్రాయండి : 2×5=10

(i) కోరిక

(ii) శిష్యుడు

(iii) కాంతి

(iv) సందేహము

(v) పర్వతము

Downloaded From: http://www.dhyeyaias.in

(c) ఈ క్రింది వాటికి వ్యతిరేకార్థక పదాలను వ్రాయండి : 2×5=10

(i) అనృతం

(ii) సుముఖుడు

(iii) ఆరోహించు

(iv) పుణ్యాత్ముడు

(v) మందమతి

(d) ఈ క్రింది పదాలలోని తప్పులను సరిచేయండి : 2×5=10

(i) ఔధార్యం

(ii) విస్వాసము

(iii) సోచనీయము

(iv) విగ్నానము

(v) అమావాశ్య

★ ★ ★

# ध्येय IAS अब व्हाट्सएप पर
# Dhyeya IAS Now on Whatsapp




**ध्येय IAS के व्हाट्सएप ग्रुप से जुडने के लिए 9205336069 पर "Hi Dhyeya IAS" लिख कर मैसेज करें**

**आप हमारी वेबसाइट के माध्यम से भी जुड सकते हैं**

www.dhyeyaias.com
www.dhyeyaias.in

ध्येय IAS®
*most trusted since 2003*

**Address: 635, Ground Floor, Main Road, Dr. Mukherjee Nagar, Delhi 110009**
**Phone No: 011-47354625/ 26 , 9205274741/42, 011-49274400**